క్లుప్తంగా

వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలి

● ఎమ్మెల్యే కంబాల జోగులు



వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జోగులు

రాజాం: వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని, తమ వార్డు పరిధిలోని ప్రజలకు సక్రమంగా సేవలందించాలని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నియమితులైన 20 మంది వార్డు వలంటీర్లకు ఎమ్మెల్యే చేతులమీదుగా శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. సేవల్లో అలసత్వం వహించకుండా బాగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, రేగిడి మండల కన్వీనర్ కె.సుదర్శనరావు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం



బాల్యవివాహాలను నిర్మూలించాలని పిలుపునిస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న నందబలగ సచివాలయ సిబ్బంది

తెర్లాం: మండలంలోని నందబలగ గ్రామ సచివాలయంలో బాల్యవివాహాల నిర్మూలన, పోక్సో చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎన్‌జీఓ కమ్యూనిటీ సోషల్ వర్కర్ చింతాడ హరీష్, సచివాలయ పంచాయతీ కార్యదర్శి గౌరీశంకర్ మాట్లాడుతూ పెళ్లీడు వచ్చేంతవరకు ఆడపిల్లలకు పెళ్లి చేయకూడదని సూచించారు. బాల్య దశలోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఇది ప్రాణానికే ప్రమాదమన్నారు. అలాగే చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, ఎవరూ 18 ఏళ్ల వయసులోపు వారిని పనిలో పెట్టుకోవద్దని తెలిపారు. అనంతరం బాల్యవివాహాలను నిర్మూలిద్దామని పిలుపునిస్తూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు.

బాధ్యతగా పనిచేయాలి



నియామకపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని మల్లంపేట, మండలంలోని గోపాలరాయుడిపేట గ్రామాలకు కొత్తగా నియమితులైన ఎండీయూ వాహనాల ఆపరేటర్లకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు చేతులమీదుగా శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. బాధ్యతగా పనిచేసి, మంచిపేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు మండల సర్వేయర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.సతీష్‌కుమార్ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎరువుల పంపిణీ



వెంకంపేట ఆర్‌బీకేలో రైతులకు ఎరువులు అందిస్తున్న అధికారులు

రేగిడి: మండలంలోని వెంకంపేట రైతు భరోసా కేంద్రంలో రైతులకు డీఏపీ, యూరియా వంటి ఎరువులను శుక్రవారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రాయితీపై అన్ని రకాల ఎరువులు, విత్తనాలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ విజయలక్ష్మి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు వేయాలి

తెర్లాం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య, ఐసీడీఎస్ అధికారులతో ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ నెల 10వ తేదీన నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ఐదేళ్ల నుంచి 19 ఏళ్ల వయసులోపు పిల్లలందరికీ నులిపురుగు నివారణ మాత్రలు వేయాలని సూచించారు. సమావేశంలో పెరుమాళి పీహెచ్‌సీ డాక్టర్ మాధవి, తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులో శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ కుమార్ ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొత్త స్తంభాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు చేపడుతున్న కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు



రాజాం: ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు రాకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు జరుగుతోందన్నారు. ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే వస్తుండడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఆయా వ్యవస్థల ద్వారా పరిపాలన సులభతరం కావడంతో పాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు అండ్ కో చెప్పే మాయమాటలు నమ్మవద్దని, నమ్మితే మళ్లీ మోసపోవడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, అధికారం కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, యూత్ కన్వీనర్ వి.విజయ్‌కుమార్, వై.వెంకటేష్, వి.లక్ష్మణరావు, కె.సత్యం, బి.హరి, కె.పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు..

తెర్లాం: కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని విజయరాంపురం(బూరిపేట)లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు సర్పంచ్ బూరి మధుసూదనరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రతీ ఇంటికి పథకాల రూపంలో ఎంతమేర లబ్ధి జరిగిందో తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్లలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని పథకాలు సీఎం జగనన్న అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే 2024లోనూ అధికారం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బొబ్బిలి, తెర్లాం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఎస్.వేణుగోపాలనాయుడు, ఎన్.బాబ్జీరావు, ఎంపీపీ ఎన్.ఉమాలక్ష్మి, వైస్ ఎంపీపీ సీహెచ్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.



తెర్లాం: మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: స్థానిక పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు శుక్రవారం భూమిపూజ చేశారు. దాదాపు రూ.22 లక్షల వ్యయంతో 7, 8, 15, 18, 29వ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నాణ్యతా ప్రమాణాల మేర పనులు త్వరితగతిన చేపట్టి, పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో టీడీపీ హయాంలో శంకుస్థాపనలు, భూమిపూజలే తప్ప అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవని, ప్రస్తుతం అధికారంలోని వైఎస్సార్ సీపీ మాత్రం ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు ప్రతీ ప్రాంత అభివృద్ధికి పనులు చేపడుతోందన్నారు. వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డీఈఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు రాకపోయినా ఆగని అభివృద్ధి



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోయినా బొబ్బిలిలో మాత్రం అభివృద్ధి పనులు ఆగడం లేదు. స్థానిక పట్టణంలో చాలా చురుగ్గా జరుగుతున్న ఆస్పత్రి రోడ్డు విస్తరణ పనులను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు శుక్రవారం పరిశీలించారు. దాడితల్లి ఆలయం -ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, రైల్వే జంక్షన్, దాడితల్లి ఆలయం జంక్షన్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు దాదాపు రూ.23.50 కోట్ల వ్యయంతో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపారు. అయితే ఆ నిధులు మంజూరు కాకుండానే ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రస్తుతం రోడ్డు మరమ్మతులు చకచకా చేపడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ పనులు జరుగుతుండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తుండడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

చలో కలెక్టరేట్ కార్యక్రమంను విజయవంతం చేయండి

రాజాం సిటీ: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 7వ తేదీన చేపట్టే చలో కలెక్టరేట్ కార్యక్రమంను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామ్మూర్తినాయుడు కోరారు. ఇదే విషయంపై అవగాహన కల్పిస్తూ స్థానిక పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆప్కాస్‌లో ఉన్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పట్టణ విస్తరణకు అనుగుణంగా కార్మికుల నియామకం చేపట్టాని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు పరిష్కరించకుంటే ఈ నెల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అనీల్‌కుమార్, సాహరి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



వంగర: గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు



బాడంగి: కోడూరులో ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి చంద్రరావు

బాడంగి: జగనన్న కాలనీల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సీహెచ్ ఎస్ చంద్రరావు సూచించారు. మండలంలోని పిన్నవలస-కోడూరు మధ్య ప్రాంతంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌లో చేస్తున్న నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించి, అక్కడ లబ్ధిదారులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. మొత్తం 45 మందికి ఇళ్లు మంజూరు కాగా, కేవలం 12 మంది మాత్రమే నిర్మాణాలు పూర్తి చేశారని, మిగతా వారితో కూడా నిర్మాణాలు చేపట్టించి, పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ సత్యం తదితరులు ఉన్నారు.

వంగర: మండలంలోని శివ్వాం గ్రామంలో నిర్మాణ దశలోని జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు బి.సత్యంనాయుడు, బి.వెంకట అప్పలనాయుడు, ఎ.వెంకటనాయుడు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకుంటున్న చిరువ్యాపారి

రేగిడి: మండలంలో వావిలవలసకు చెందిన చిరువ్యాపారి వారణాసి జగన్నాథసామి నేనున్నానని భరోసానిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. చిన్నపాటి కిరాణా దుకాణం నడుపుతూ వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయన గ్రామంలోని 10 మంది నిరుపేదలకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం పెడుతూ మానవత్వం చాటుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామంలో శ్రీరామధర్మక్షేత్రం నిర్మించి, ప్రతినెలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా ఆయన ఈ పని చేస్తుండడంతో గ్రామస్తులు, ఈ విషయం తెలుసుకున్న వారు ఆయనను అభినందిస్తున్నారు.

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

రాజాం: నిరుద్యోగ యువతీ,యువకులు పలు రకాల చేతివృత్తులను నేర్చుకుని, నైపుణ్యం పెంపొందించుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ పోగ్రాం జిల్లా మేనేజర్ రామచంద్రరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ సచివాలయ డీడీఓలతో సమావేశమైన ఆయన గ్రామాల్లోని నిరుద్యోగ యువతను స్కిల్ డెవలప్ మెంట్ పోగ్రాం ద్వారా ఉచితంగా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని వసతులతో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ ఇస్తూ పలు సంస్థల్లో ఉద్యోగాలతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నేడు మండల పరిషత్ సమావేశం

బాడంగి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆంజనేయులు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు హాజరవుతారని, మండల స్థాయి అధికారులు, సభ్యులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టుల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ పోతుల రవికుమార్ ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నామని, ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, నియామకపత్రాలు అందిస్తామన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

బాడంగి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన వర్షాకాలంలో మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ వంటి వ్యాధులు తలెత్తే అవకాశం ఉందని, వీటి బారిన ప్రజలు పడకుండా పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రతీ శుక్రవారం చేపట్టే డ్రైడే కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. ఈ నెల 10న డీవార్మింగ్ డే పాటించి, 5 నుంచి 19 ఏళ్లలోపు వయసు వారికి డీవార్మింగ్ మాత్రలు వేయాలని తెలిపారు.

నాగరాజుకు ఘననివాళి

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ బూర్లి నాగరాజు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన సంతాప సభకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు హాజరై, నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. అనంతరం నాగరాజు కుటుంబ సభ్యులను కలిసి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బొత్స రమణమ్మ, మరిపి తిరుపతిరావు, చోడిగంజి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై చర్చావేదిక

బొబ్బిలి: మండలంలోని గోపాలరాయుడిపేటలో గతేడాది జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి, చేపట్టిన సోషల్ ఆడిట్‌పై శుక్రవారం చర్చావేదిక నిర్వహించారు. పనులు ఏ మేర జరిగాయి, ఎంత మేర నిధులు ఖర్చు అయ్యాయన్న విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ అచ్యుత్, ఎంపీడీఓ పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దిబ్బగుడ్డివలస సచివాలయాన్ని ఎంపీడీఓ పోతుల రవికుమార్ సందర్శించి, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ నిర్వహణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

తల్లిపాలే అమృతం

గ్రామగ్రామాన తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం పంపిణీ చేసిన పౌష్టికాహార కిట్లు అందజేస్తున్నారు. మరోవైపు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టి, తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని, శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవన్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు కొన్నాళ్ల పాటు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులంతా ఈ పౌష్టికాహారం సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యంగా ఉంటూ, పిల్లలను కూడా ఆరోగ్యంగా ఉంచాలని కోరారు.

–బొబ్బిలి, రాజాం సాక్షి నెట్‌వర్క్



వంగర: అరసాడలో తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్న అరసాడ ఐసీడీఎస్ సెక్టార్ సూపర్ వైజర్ కల్యాణి



సంతకవిటి: సిరిపురంలో బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి



రేగిడి: సంకిలిలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జగన్‌మోహన్‌రావు



రామభద్రపురం: గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి

కారాడలో 'పొలంబడి'



బాడంగి: భీమవరంలో వరినాట్లు వేయడంపై అవగాహన కల్పిస్తున్న ఏఓ శిరీష

బొబ్బిలి: మండలంలోని కారాడ గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మజ్జి శ్యామసుందరరావు అధిక దిగుబడులకు పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులు, మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పంటకు పట్టే చీడపీడలు, వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు. అనంతరం సేంద్రియ క్రిమిసంహారకం తయారీని ప్రయోగాత్మకంగా వివరించారు.

బాడంగి: మండలంలోని భీమవరం గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఏఓ కె.శిరీష పంటలు పండించడంలో పాటించాల్సిన పద్ధతులు, అధిక దిగుబడికి సంబంధించిన మెలకువలను వివరించారు. వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వస్తాయన్నారు. అనంతరం వరినాట్లు ఏ విధంగా వేసుకోవాలో తెలిపారు. వరినాట్లు వేసేముందు వరినారు కొనలు తొలగించాలని, ఇలా తొలగించి నాటుకోవడం ద్వారా పంటకు చీడపీడలు పట్టే అవకాశం తక్కువన్నారు. అలాగే పంటలో కాలిబాటలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. మట్టి పరీక్షల తర్వాత నేలకు అనువైన పంటలు వేసుకోవడం మంచిదన్నారు.

సంతకవిటి: మండలంలోని జి.ఎస్.పురంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ సాగులో క్రిమిసంహారక మందుల వాడకంపై వ్యవసాయాధికారి నవీన్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



రామభద్రపురం: వరినారు కొనలు తొలగిస్తున్న మహిళా కూలీలు

వంగర: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు వస్తాయని జిల్లా ప్రకృతి వ్యసాయాధికారి ఆనందరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కింజంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు ఉపయోగించే కషాయాలు గురించి, రైతులకు వివరించారు. జిల్లేడు, వేపాకు ముద్దలు కలిపి, వాటిని నీటితో కలిపి ద్రావణంగా తయారు చేసి, పిచికారీ చేసే విధానాన్ని వివరించారు. ఇది పిచికారీ చేయడం ద్వారా మొక్కజొన్నకు చీడపీడలు, తెగుళ్లు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాహితీ అకాడమీ మాజీ డైరెక్టర్ బొంతు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి ఆర్.రమణ తెలిపారు. మండలంలోని మిర్తివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు, వరి నారు వరుస క్రమంలో నాటడంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వరినారు జీవామృతంలో శుద్ధి చేయడంతో పాటు నారు చివర్లు తొలగించి, నాటాలని సూచించారు. ఈ పద్ధతిలో నారు వేయడం వల్ల నారు నుంచి సంక్రమించే తెగుళ్లు, కాండం తొలుచుపురుగు గుడ్లు నశించి, చేను ఏపుగా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం. రాంబాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి ఉభాలు



తెర్లాం: అప్పలంపేట పొలాల్లో వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు



రేగిడి: వరినాట్లు వేయడంపై అవగాహన కల్పిస్తున్న ఏఓ మురళీకృష్ణ

తెర్లాం: మండలంలోని గంగన్నపాడు, తెర్లాం, చిన్నయ్యపేట, నందిగాం, నందబలగ, కుసుమూరు, అంట్లవార, లింగాపురం, ఆమిటి, అప్పలంపేట, విజయరాంపురం, నెమలాం, పణుకువలస, వెలగవలస గ్రామాల్లో వరి ఉభాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తోటపల్లి ప్రధాన కుడికాలువ ద్వారా సాగునీరు సరఫరా అవుతుండడంతో కాలువ కింద ఉన్న భూముల్లో వరినాట్లు వేయడం చాలావరకు పూర్తయింది. ప్రస్తుతం చెరువుల కింద ఉన్న భూముల్లో వరినాట్లు వేయడం చురుగ్గా కొనసాగుతోంది.

వరినాట్లు వేయడంపై అవగాహన

రేగిడి: మండలంలోని ఉంగరాడ, అంబఖండి గ్రామాల్లోని రైతులకు వరినాట్లు వేయడంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ వరినాట్లు వేసే ముందు వరినారు కొనలు తొలగించాలని తెలిపారు. ఇలా చేసి, నాటుకోవడం ద్వారా నారు నుంచి పంటకు చీడపీడలు, తెగుళ్లు సోకవన్నారు. అలాగే ఉభాలు వేసేటప్పుడు కాలిబాటలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. ఇలా చేయడం ద్వారా గాలి, వెలుతురు బాగా తగలడంతో పాటు ఎరువులు పంటకు బాగా అంది, చేను ఏపుగా పెరుగుతుందన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

సంతకవిటి: మండలంలోని మండాకురిటి గ్రామానికి చెందిన కేతుమూర్తి సోమేశ్వరరావు గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ మేరకు ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల నగదును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ బి.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.